తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
8 మార్చి 2026
పేజీలు - 8




# కుటీర పరిశ్రమగా మిర్చి తోటలు



- ఏపుగా పండుతున్న ఎర్ర బంగారం!
- కూలీల కోసం మిరప తోటలో వేసిన గుడిసెలు
- నెత్తి మీద నీళ్ళ టిన్నులు, సద్దులతో మిరప తోటలకు వెలుతున్న గుత్తికోయ కూలీలు
- వలస బస్తర్ కూలీలతో మిర్చి తోట పనులు
- మినీ గూడెంలుగా మిర్చి తోటలు

**మంగపేట, మార్చి 07 (జనం సాక్షి) :** గత సంవత్సరం తెగుళ్ళ బారిన పడి రైతుల కంట కన్నీరు తెప్పించిన మిరప తోటలు ప్రస్తుత తరణంలో కళకళలాడుతున్నాయి. ఎర్ర బంగారం ఏవగా పండి కూలీలకు పనులను కల్పిస్తూ కుటీర పరిశ్రమలను తలపిస్తున్నాయి. మిరప కల్లాలతో కళ సంతరించుకున్న వ్యవసాయ భూములు ఎర్రని తివాచి పరిచినట్లుగా కనిపిస్తున్నాయి. మండలంలో వరి, మిర్చి వంటలనే రైతులు ఎక్కువగా పండిస్తారు. మండలంలోని కమలాపుం, మంగపేట, బోరునరాపురం, తిమ్మంపేట, మల్లూరు, కొత్తపేట, వాడగూడెం, పొలాయిగూడెం, రాజుపేట, కత్తిగూడెం తదితర గ్రామాల్లో మిర్చి తోటలు ఈ మారు అధిక దిగుబడులను ఇస్తున్నాయి. కాగా మిర్చి కాతను ఏరేందుకు స్థానికంగా కూలీల కొరత ఉండడంతో రైతులు ములుగు పరిసర ప్రాంతాల నుంచి అలాగే ప్రక్క రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని బస్తర్ నుంచి వందలాది మంది గొత్తి కోయ కూలీలను తీసుకువచ్చి మిర్చి తోటల్లో, కల్లాల్లో పనులకు కుదుర్చుకున్నారు. కాగా వచ్చిన కూలీలు తిరిగి తమ సొంత గ్రామాలకు వెళ్లకుండా రైతులు మిర్చి తోటల్లోనే వారికి ఆవాసాలను ఏర్పరచడంతో మిర్చి తోటలు మినీ గూడాలుగా మారుతున్నాయి. వందలాదిగా వలస వచ్చిన గొత్తికోయ కూలీలతో ఆయా గ్రామాలు నూతన కళను సంతరించుకున్నాయి. ఉదయం ఎనిమిది గంటలకే నెత్తిమీద సద్దుల మూటలతో మంచి నీళ్ళ టిన్నులతో మిరప తోటలకు చేరుకుని సాయంత్రం వరకు పనులు చేస్తున్న గొత్తికోయ కూలీల పట్ల రైతులు మక్కువ చూపడం విశేషం. గత సంవత్సరం తెగుళ్ళకు తోడు మద్దతు ధరలు లేక నష్ట





పోయిన మిర్చి రైతులకు ఈ మారు అధిక దిగుబడులు ఊరటనిస్తున్నాయి. ఎకరాకు సుమారు 20 నుంచి 25 క్వింటాళ్ళ దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలిపారు. కూలీలకు రోజుకు 300 రూపాయల కూలీని ఇస్తూ వారు ఉండడానికి అవసరమైన కుటీరాలను తామే కల్పిస్తున్నట్లు రైతులు చెప్పారు. ఐతే దిగుబడులకు దీటుగా ఖర్చులు కూడా అదే రీతిలో ఉంటున్నాయని క్వింటా మిర్చికి పంట రకాన్ని బట్టి 20 వేల నుండి 50 వేల రూపాయల ధర పలుకుతుందని అయితే మండలంలో ఎక్కువగా 341 రకమునే రైతులు పండించారని దీనికి మార్కెట్లో ఆశించిన మద్దతు ధర అభించడం లేదని. రైతులు అంటున్నారు. ఏదేమైన ఈ సంవత్సరం మిర్చి అధిక దిగుబడులు ఇటు రైతులకు, అటు కూలీలకు వలస కూలీల మూలంగా వ్యాపరస్థులకు లాభసాటిగా మారాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## ఎస్హెచ్జి సభ్యులకు ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ ప్రతినిధి(జనంసాక్షి) :** జిల్లా రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో, సులభంగా అందుబాటులో ఉండే విధంగా ప్రతి క్లస్టర్లో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) ద్వారా ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్ హెచ్ జి సభ్యులు ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ అంశం మీద శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల సామగ్రి రైతులకి మరింత సులభం గా అందించేందుకు వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాబోయే సాగు సీజన్ను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇన్పుట్లు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనగామ జిల్లాలో మొత్తం 62 క్లస్టర్లు ఉన్నాయని, ప్రతి క్లస్టర్లో ఒక ఎరువుల విక్రయ కేంద్రంను స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరువులు మరియు విత్తనాలు సమీపంలోనే అందుబాటులోకి రావడంతో పాటు రైతుల సమయం, రవాణా ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా స్థిరత్వం కలగడంతో పాటు వారి ఆదాయం పెరుగుతుందని, దీని ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు కూడా తోడ్పాటు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఙ=ఞతో సమన్వయం చేసుకొని అవసరమైన అర్హతలు, లైసెన్సులు, శిక్షణ, ఇతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి క్లస్టర్లో ఎరువుల విక్రయ కేంద్రం స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే సాగు సీజన్కు ముందుగానే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు మరియు ఎరువులు సకాలంలో అందుబాటులోకి రావడమే కాకుండా వ్యవసాయ ఉత్పాదకత పెరగడానికి కూడా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ , జిల్లా వ్యవసాయ అధికారి (డి ఏ ఓ ), సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ ), వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్లు (ఏ పి ఎం ) కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సి సి ) పాల్గొన్నారు.

## ఉపాధికి ఊతం చకినాల సరిత

- శ్రీ శ్రీ అపరల్స్ పేరా దుస్తుల తయారీ కేంద్రం ఏర్పాటు
- వెయ్యి మందికి శిక్షణ
- సుమారు 100 మందికి ఉపాధి కల్పన
- 2008లో కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ లేడీ ఎంటర్ప్రైనేర్ అవార్డు కైవసం
- ఆదర్శంగా నిలుస్తున్న సరిత



**వరంగల్ బ్యూరో, మార్చి 07 (జనం సాక్షి) :** మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. అది విద్యా రంగమైన, ఉద్యోగరంగమైన, కళా రంగమైన ఏ రంగమైన కూడా అందులో వారు విజయాన్ని సాధించగలరు. ఇందులో భాగంగానే వరంగల్ నగరానికి చెందిన చకినాల సరిత వ్యాపార రంగాన్ని ఎంచుకొని అందులో విజయం సాధిస్తూ ఉపాధి కల్పిస్తూ ఆయా కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుంది. మొదట వరంగల్ చౌరస్తాలో ఈఎం డ్రెస్సెస్ పేరా షాపు నిర్వహించిన వరంగల్ నగరంలోని మట్టెవాడ ప్రాంతానికి చెందిన చకినాల సరిత తన భర్త అనిల్ కుమార్ సహకారంతో 2006లో శ్రీ శ్రీ అపరల్స్ పేరా దుస్తులను తయారు చేసే ఒక వ్యాపార సంస్థ ఏర్పాటు చేశారు. ఇది ప్రస్తుతం వరంగల్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉంది. ఇందులో సుమారు 1000 మందికి కుట్టు శిక్షణ పై శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాన్ని చూపించారు. అదేవిధంగా 100 నుంచి 150 మందికి తన సంస్థలోనే ఉపాధి కలిగించి ఆయా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు లేకుండా సరిత ప్రోత్సహిస్తుంది. సరిత చేస్తున్న సేవకు గుర్తించి అప్పటి జిల్లా కలెక్టర్ ప్రభాకర్ 2008లో బెస్ట్ లేడీ ఎంటర్ప్రైనేర్ అవార్డు అందజేసి సత్కరించారు. ప్రధానంగా శ్రీ శ్రీ అపారల్స్ తో పాటు ఏకే గార్మెంట్ సంస్థను కూడా నడిపిస్తూ తాము తయారుచేసిన చిన్న పిల్లల నుండి పెద్ద పాల వరకు షర్టులు, ప్యాంట్లు మొదలైన దుస్తులను వరంగల్ నగరం తో పాటు తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల్లోని దాదాపు అన్ని జిల్లాల్లో సరఫరా చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఒక అవుట్ లెట్ షాపును కూడా పెట్టి తక్కువ ధరలకే దుస్తులను అందిస్తున్నారు. వీరు తయారు చేస్తున్న దుస్తుల ప్రధానంగా కాటన్, లెనిన్ ఫ్యాబ్రిక్ నే ఎక్కువగా వాడుతున్నట్లు చెబుతున్నారు. తమ వ్యాపార సంస్థల్లో వందలాదిమంది వర్కర్లతో ఆధునికమైన పరికరాలతో దుస్తులను తయారు చేసే యంత్రాలతో పాటు కుట్టు పనిని చేస్తున్న మహిళలను చూసుకుంటూ లాభం కన్నా నాణ్యమైన దుస్తులను ప్రజలకు అందించాలని సంకల్పంతో , వందలాది మందికి ఉపాధి కలిగిస్తూ నిరంతరం పనిచేస్తున్న సరితను ఆదర్శంగా తీసుకోవాలి. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ తాము చేస్తున్న వ్యాపారంలో ఉపాధి అవకాశాలు అందించడంతోపాటు తాము కూడా తక్కువ లాభంతో ఎక్కువ నాణ్యమైనటువంటి దుస్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో నూతనంగా పాయింట్లు తయారు చేసే యూనిట్ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఇందుకు మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు కూడా సరిత పేర్కొన్నారు.

# యువత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో భాగస్వాములు కావాలి

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యువత ఓటు హక్కును వినియోగించుకొని అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. శనివారం భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన, ప్రిన్సిపల్ ఎలుగూరి హరికృష్ణ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక జనాభా కలిగిన భారతదేశంలో యువత ఓటు హక్కును వినియోగించుకోవడంలో వెనుకబడి ఉన్నారని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని పోలివున్న భారతదేశంలో విభిన్న మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ అందరికీ రాజ్యాంగ చట్ట ప్రకారం సమాన హక్కులు కల్పించ బడ్డాయని, యువత హక్కులను పొందుతూ విధులను కూడా నిర్వర్తించాలని సూచించారు. నేటి కాలంలో యువత మత్తు



పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మంచి అలవాట్లను అలవర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచిం చారు. కరస్పాండెంట్ రవీందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు "50 ఏళ్ల ఎమర్జెన్సీ భారతీయ ప్రజా స్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు కళ్లెపు రాజు, భూపాల్ రెడ్డి, రాజశేఖర్, మమత, సమ్మయ్య, ప్రవీణ్, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను సన్మానించిన 42వ డివిజన్ కార్పొరేటర్



**వరంగల్ ఈస్ట్, మార్చి 07 (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ శనివారం 42 డివిజన్లోని జి డబ్ల్యూ ఎం సి మెప్మా కు చెందిన ఆర్ పి లను, ఓబి లను, అంగన్వాడి టీచర్లను, ఆశా ఉద్యోగులను, పారిశుద్ధ్య మహిళా కార్మికులను , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ లను కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ శాలువాలతో సత్కరించి సన్మానం చేసినారు.ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ, శానిటరీ జవాన్ అశోక్ లతోపాటు మెప్మాకు చెందిన ఆర్పిలు, ఓబీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు

- శ్రీ కల్కి సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదుకాభిషేకం
- మహా అన్న ప్రసాద వితరణ
- శ్రీ కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహణ



**వరంగల్ బ్యూరో, మార్చి 07(జనంసాక్షి):**శ్రీ కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు శనివారం వరంగల్ నగరంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. శ్రీ కల్కి భగవాన్ జన్మదినం సందర్భంగా శ్రీ కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పరంజ్యోతి కల్కి సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదుకాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నిర్వాహకులు జొన్నల రాజు జి, జొన్నల సోమేశ్వర్, మహేష్ జి, గోల్డ్ రాజ్ జీ, నరేష్ జి, రంజిత్ జి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల వరకు కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు త్రిష దాసాజీ (స్వాతి) భగవాన్ బంగారు పాదుకలతో మేళతాళాల నడుమ పూజ ప్రాంగణానికి వచ్చారు. ఈ సందర్భంగా గణపతి పూజ, సహస్ర కలశ స్థాపన, పాదుకాభిషేక మహోత్సవం, విశేష లడ్డు పూజ, కల్కి అనుగ్రహం కోసం ప్రత్యేక అర్చన, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు అన్న ప్రసాద వితరణ మొదలైన కార్యక్రమాలను చేశారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దివ్య క్రతువు దర్శించి భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. అదేవిధంగా కల్కి భగవాన్ జన్మదిన వేడుకలకు హాజరైనటువంటి భక్తులు తమ భజనలతో పాటలతో తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కల్కి భగవాన్ ను నమ్మితే ఎలాంటి సుఖసంతోషాలు కలుగుతాయో కూడా ఈ సందర్భంగా పలువురు తమ అనుభవాలను వివరించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**పర్వతగిరి మార్చి 7 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ అల్తాఫ్, యం ఈ ఓ పవన్, ప్రిన్సిపల్ గాయత్రి, ఇంచార్జి మహేష్ వారి భాధ్యతలను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత తెలుసుకోవడానికి స్వయం పరిపాలన నిర్వహించామని,పాల్గొన్న వారికి డిక్షనరీ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల పాల్గొన్నారు





## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్టు అందజేత

**కురవి, మార్చి 07(జనంసాక్షి):** కురవి మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాల యందు పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్యాడ్, పెన్నులు, పెన్సిల్ మరియు స్కేల్ తో కూడిన ఎగ్జామ్ కిట్ ను అందజేయడం జరిగింది. విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రఘువేందర్ , ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ కృష్ణయ్య,అతిథులుగా వీరభద్రం, జైపాల్ రెడ్డి, సత్యం తదితరులు హాజరుకాగ, పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, భీకు, రవికుమార్, రాజేశ్వరి, కిషన్, వసంత, కాశీనాథ్, , ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## పరీక్ష కిట్లు పంపిణీ చేసిన స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ

**మహబూబాబాద్, మార్చి 07(జనంసాక్షి):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ నందు స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మా పాఠశాలలోని మొత్తం 78 మంది పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, స్కేలు, పరీక్షా ప్యాడ్‌లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు సిరినాయక్ మాట్లాడుతూ.. పరీక్షల సమయానికి విద్యా ర్థుల కు అవసరమైన సామాగ్రిని అందించి వారికి ప్రోత్సాహం కలిగిం చడం నిజంగా అభినందనీయం. విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి విద్యాభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వకారణం. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు సహాయహస్తం అందించిన నిర్వాహకులకు , దాతలకు పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. అన్నారు సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో చదివే విద్యార్థులకు సహకారం అందించుటలో తమ సంస్థ ముందు ఉంటుంది అన్నారు విద్యార్థులు పదవ తరగతి లో మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాల కు మంచి పేరు తీసుకొని రావాలన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య పిజెఆర్ కనెక్ట్ పుల్యాల జైపాల్ రెడ్డి సంద నరేష్ ఉపాధ్యాయులు వీరభద్రం వాసుదేవ్ రవీందర్ నాయక్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**నడికూడ, మార్చి 7 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి రవిబాబు హాజరయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండల తహసిల్దార్ రాణిని సన్మానించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు ఈజీఎస్ ఏపీవో విద్యావతి, సీనియర్ నాయకురాలు సరోజన, పంచాయతీ కార్యదర్శులు భార్గవి, కరుణ, స్వప్న, వెన్నెల, శ్రావ్య, టి ఏ లు కుసుమ, స్వప్న, రాధిక లను సన్మానించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో మహిళల పాత్ర గొప్పదని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉంటున్నారని అన్నారు. ప్రతి మహిళ తన కుటుంబంలోని మగ పిల్లలకి స్త్రీలను, ఆడపిల్లలను గౌరవించే సంస్కారాన్ని నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈసీఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్, దొంతుల రాజేందర్ పాల్గొన్నారు.

## జోహార్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**ములుగు/వెంకటాపూర్, మార్చి 07 (జనంసాక్షి):** మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జోహార్ హై స్కూల్ వెంకటాపూర్ మండల కేంద్రంలో ముందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేష్మ అబ్దుల్ జాహిద్ మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక, మరియు రాజకీయ రంగాలలో మహిళలే అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నారని,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మహిళా సాధికారిత,మహిళల భద్రతకు ప్రాధాన్యత నివ్వడం మనందరి బాధ్యత అని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, లలిత,సరిత,అపర్ణ,దివ్య,సుధాకర్, మధుకర్,మహేందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు

# సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పరామర్శ

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 06 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా,తనయుడు యువ, నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ సోమవారం మృతుల కుటుంబాలకు పరామర్శిం చారు. చిల్పూరు మండలం కృష్ణజీగూడెం గ్రామా నికి చెందిన మారపాక నర్సమ్మ ఇటీవల మరణిం చిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్ , జిల్లా కన్వీనర్ మట్రి దుర్గాప్రసాద్ ,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రాడపాక రాజ్ కుమార్ ,చిల్పూరు బిసి సెల్ అధ్యక్షులు కండ్లకోలు బాలరాజు ,బిసి సెల్ అధ్యక్షులు తాటికొండ సంపత్ కుమార్ , జాఫర్ఘడ్ మండల సీనియర్ నాయకులు డేవిడ్ బాబు, సీనియర్ నాయకు మారపాక దయాకర్, సింగపురం ప్రతిష్ , పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు

# మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

### చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, మార్చి 7(జనంసాక్షి):** మృతుడి కుటుంబానికి చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెండవ పెద్దమనిషి కొంకటి రవి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు కొమ్ముల పూల బాబు, కందిక సునీల్, బొల్లెపల్లి మల్ల స్వామి, జంగిలి సమ్మయ్య, కందిక పృథ్వీరాజ్, జంగిలి ఏసోబు, బారపాక నవీన్, మందుల సాగర్, ఆకులపల్లి సుదర్శన్, ఆకులపెల్లి అజయ్, సాదు రవి, బర్ల మిల్కర్, పాల్గొన్నారు.

# గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ సొంతం చేసుకున్న ఉడుగుల వేణు

### పలువురి అభినందనలు

**చెన్నారావుపేట, మార్చి 7 (జనంసాక్షి):**



తెలంగాణ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ ఫిలిమ్ అవార్డ్స్ ప్రకటించగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ వాస్తవ్యులు ఉడుగుల వేణు నిర్మించిన చిత్రం "రాజు వెడ్స్ రాంభాయి" కి ఉత్తమ చిత్రం అవార్డుతో పాటు ఉత్తమ డైరెక్టర్ గా సాయిలు కంపాటి, ఉత్తమ నేపథ్య గాయకుడిగా అనురాగ్ ,ఉత్తమ మేల్ యాక్టర్ గా చైతు జొన్నల గడ్డ లకు అవార్డ్స్ రావడం సంతోషకరమైన విషయం అని ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఉడుగుల వేణు టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అచ్చమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యం గల సినిమాలకు ఆదరణ పెరుగుతున్నందుకు సంతోషం అని, వేణు ఊడుగుల కిందిస్థాయి ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి చేరుకున్నారని, కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా సినీ రంగంలో తనలాంటి వాళ్ళని ఎందరినో ప్రోత్సహి స్తున్నారని,ఆ కోవలోకే రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు కాంపాటి వస్తారని, ఇంకా సినీ పరిశ్రమలో తనలాంటి ఔత్సాహికులను ప్రోత్సహి స్తున్నారని,సామాజిక విలువలతో సినిమాలు తీస్తున్న వేణు ఊడుగుల కు ఉప్పరపల్లి గ్రామస్తులు, మిత్రులు అభిమానులు, బంధువులు,సహచర మిత్రు లు ప్రత్యక్షంగా పరోక్షంగా అభినందనలు తెలియజేస్తున్నారని, భవిష్యత్తులో వేణు ఊడుగుల నిర్మాతగా, డైరెక్టర్ గా మరిన్ని ఉత్తమమైన సినిమాలు తీసి ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశిస్తున్నామని అన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో 9 నుండి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం

- 110 మంది ప్రతినిధుల నమోదు
- విలేకరుల సమావేశంలో

ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి వెల్లడి



**వరంగల్ బ్యూరో, (జనంసాక్షి) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు 5 రోజులపాటు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. శనివారం కళాశాలలోని తన ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ 5 రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంలో ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా లెక్కలు, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉండదని తెలిపారు. ఫార్మసీ విభాగం అధ్యాపకులు కూడా ఇందులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రధాన వక్తగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ సత్యనారాయణ పాల్గొననున్నారు. అదేవిధంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. మోహన్ రావు, స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోషి, అకాడమీ ఆఫ్ సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ప్రొఫెసర్ ఎస్.ఎం. రెడ్డి, ప్రొఫెసర్ హనుమంతు, ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి పాల్గొననున్నారు. ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహిస్తారు. ఈ 5 రోజుల కార్యక్రమంలో మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిణామాల నేపథ్యంలో అధ్యాపకులకు ఆధునిక బోధనా విధానాలు, మౌలిక పరిశోధనా పద్ధతులపై అవగాహన కలిగించే అవకాశం ఉంటుందని ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి అధ్యాపకునికి విజ్ఞాన విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల నుండి మొత్తం 110 మంది ప్రతినిధులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, విభాగ అధ్యాపకులు డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వాణి, దేవేందర్, పి.ఆర్.ఓ డాక్టర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం

# లబ్ధిదారులకు అవగాహన సదస్సు




**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శనివారం, పట్టణంలోని హోటల్ మారుతి ఇన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి వివరాలను లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాల పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఉన్నతికి ఎన్నో రకాలైన పథకాలను అమరుపరుస్తున్నాయని అన్నారు. పేద ప్రజలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదిగేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలకు సంబంధించి అవసరమైన మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇండియన్ పోస్ట్స్ మేనేజర్ వీరస్వామి, పోస్టల్ ఇన్స్ పెక్టర్ రాజేంద్ర యాదవ్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మేనేజర్ దినేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ఇన్చార్జి ఎంఈఓగా పాపమ్మ

**చెన్నారావుపేట, (జనంసాక్షి):**



చెన్నారావుపేట ఇన్చార్జి ఎంఈఓగా మానుపాటి పాపమ్మ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్చార్జి ఎంఈఓగా పనిచేసిన జల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ పదవీ విరమణ పొందగా ఆమె స్థానంలో ఇన్చార్జి ఎంఈఓగా చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పాపమ్మకు జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతలు అప్పగించగా ఆమె శనివారం బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంఈఓగా బాధ్యతలు తీసుకున్న పాపమ్మకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి కంది విజయ గోపాల్ రెడ్డి



**చెన్నారావుపేట, మార్చి 7 (జనంసాక్షి):** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందడుగు వేయాలని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి కంది విజయ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. మహిళ ఒక శక్తి అని మహిళ లేనిదే ప్రపంచం లేదన్నారు. ప్రభుత్వాలు మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, రోజా రాణి, స్వప్న, శైలజ, సృజన, కొండపర్తి దివ్యజ్యోతి, దొంతి స్రవంతి, సంధ్య, శిరీష, కవిత, లావణ్య, స్వాతి, పద్మ, జ్యోతి, రమాదేవి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్లోని

# దత్తాత్రేయ ఫర్నిచర్ షాప్లో అగ్ని ప్రమాదం



**వరంగల్ ఈస్ట్, మార్చి 07 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని జెపిఎన్ రోడ్లో ఉన్న దత్తాత్రేయ ఫర్నిచర్ షాప్లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షాప్లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫర్నిచర్ సామగ్రి ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేశారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి : డి. సంజీవరావు

- ఆయిల్ ఫామ్ సాగు విస్తీరంలో మంగపేట ముందంజ
- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు



**మంగపేట (జనంసాక్షి):** రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించి అధిక లాభాలను పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అన్నారు. శనివారం మండలంలోని రాజుపేట రైతు వేదిక కార్యాలయంలో ఉద్యానవన శాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షతన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ సంజీవరావు, కేవల్ బయో సైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ రైతులు తరతరాలుగా సాంప్రదాయ వ్యవసాయం చేస్తూ నష్టాల బాట పడుతున్నారని వారన్నారు. కానీ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని అధిక లాభాలను పొందాలని వారు కోరారు. అదేవిధంగా ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రావడంతో మంగపేట మండలం సాగు విస్తీర్ణంలో ముందంజలో ఉంది అని ఇది ఒక శుభ పరిణామం అని వారు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని త్వరలోనే రైతులకు అందుబాటులో రావడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, కంపెనీ ఎగ్జిక్యూట్ ఆఫీసర్స్ సాంబశివరావు, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, వాడగూడెం, బోర్ నర్సాపురం, మల్లూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రెండవ రోజు కాగజ్‌నగర్ పట్టణం లోని గాంధీ పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, మహిళా సాధికారత కేవలం ఆర్థికాభివృద్ధి తోనే కాకుండా, సామాజిక చైతన్యంతో కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మహిళలు అందిపుచ్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని వారు కోరారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి అండ్ డీఎంఏ హైదరాబాద్ నుండి ప్రత్యేక అధికారి సాయి విచ్చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా గ, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.బి.రామాదేవి, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు/వెంకటాపూర్, (జనంసాక్షి):** వెంకటాపూర్ మండల కేంద్రంలో (32) మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటపూర్ మండల తహసిల్దార్ బి.గిరిబాబు, ఎంపిడిఓ, వెంకటాపూర్ మండల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మంగపేట (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు పొదేం మేనక ఆధ్వర్యంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్య బోధనలను చేశారు. ఈ సందర్భంగా ఎం.డి. షబానా మినిస్టర్, నేహ నౌషిన్ ఆర్జేడీ, అర్చన జిల్లా కలెక్టర్, సమీరా జిల్లా విద్యాశాఖ అధికారి, వందన ఎమ్మార్వో, అసిఫా మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఏం.డి జువేరియా లు వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక మాట్లాడుతూ విద్యార్థులు ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ తరగతులు నిర్వహించడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం జరిగిం దని విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, పరిపాలనపై అవగాహన పెంపొందించడమే ఉపాధ్యాయుల లక్ష్యమని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి, మంచి ప్రతిభ పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, నాగేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అనంతరావు, సునీత, అనసూయ, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇనుగాలను కలిసిన మున్సిపల్ చైర్మన్



**పరకాల, (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని శనివారం రోజున వారి నివాసంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ ఛైర్మన్ ఏకు దివ్య, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాకి శుభాకాంక్షలు తెలిపారు. పరకాల పట్టణ అభివృద్ధి కోసం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అందిస్తున్న తోడ్పాటుకు వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె హరిత వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించి, రోగులకు సమయానికి చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆస్పత్రుల్లో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల హాజరు వంటి అంశాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కలెక్టర్ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి చెత్తను శుభ్రం చేశారు.

### నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో

## ఘనంగా మహిళా దినోత్సవం




**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న మహిళా సిబ్బందిని సన్మానించారు. మున్సిపల్ ఛైర్మన్ అప్పాల కావ్య గణేష్ మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రంలోనే తొలి సారిగా నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో వితంతు మహిళలను భాగస్వామ్యం చేయాలని నిర్ణ యించినట్లు తెలిపారు. రాజకీయ భాగస్వామ్యం ఓటు హక్కుకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు రాజకీయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ రంగం, సామాజిక సేవలలో పురుషులకంటే ఎక్కువ పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. పిల్లల విద్యపై ప్రతి కుటుంబం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మేనేజర్ మారుతి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే ధ్యేయం

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### రూ. 72 లక్షలతో భూమి పూజ



**బాసర, (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధి యే మా ధ్యేయమని ముధో ల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం బాసర మండలంలోనీ టాక్లి గ్రామంలో రూ .72 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. గ్రామంలో వీ వో బిల్డింగ్ రూ.20 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 20 లక్షలు అలాగే సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.12 లక్షల రూపాయలతో నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ అభివృద్ధి పనులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు ఉపయోగం చేకూరుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్, టాక్లి గ్రామ సర్పంచ్ షెల్కే విష్ణు, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, అంగన్వాడి కార్యకర్త ద్రౌపదిపై, నాయకులు, గ్రామస్తులు గంగాధర్ పటేల్ , విర్వంత్ రావ్ పటేల్, మాధవరావు పటేల్ , ప్రకాష్ పటేల్, యోగేష్ పటేల్, శంకర్ పటేల్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులందరూ క్రీడల్లో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్, (జనంసాక్షి):** మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మార్చి 8 న మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడ పోటీలను శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మహిళలందరూ ప్రతిరోజు క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు లెమన్ స్పూన్, క్యారం బోర్డ్, చెస్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.



## పరకాల లో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### రైతు సంఘం నాయకుడు సోమిడి శ్రీనివాస్



**పరకాల, మార్చి 7 (జనం సాక్షి):** పరకాల డివిజన్లో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం, రైతు రక్షణ సమితి నాయకులు సోమిడి శ్రీనివాస్, వరికెల కిషన్ రావు కోరారు. శనివారం రోజున పరకాల పట్టణం అమరధామంలో తెలంగాణ రైతు సంఘం, రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడు తూహనుమ కొండ జిల్లా పరకాల డివిజన్లో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ, అందుకు కావలసిన భూమి నడికుడ ఇతర మండలాలలో ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. పరకాల డివిజన్ ప్రాంతంలో శాయంపేట, రేగొండ, మొగుళ్ళపల్లి, నడి కూడా ప్రాంత 120 గ్రామాల రైతులకు పంటలలో వచ్చే సమస్యల పరిష్కారం కొరకు వరంగల్ కు వెళ్ళవలసిన అవసరం ఏర్పడతుందనీ, అదే పరకాల లో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉంటుందనీ అన్నారు. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు హనంకొండ జిల్లా కు కేటాయించిన కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరకాల డివిజన్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లాఅధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సోమిడి సాంబయ్య, గూడ సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో నేడు హెచ్‌పివి :వాక్సిన్ ప్రారంభోత్సవం



**పరకాల, మార్చి 7 (జనం సాక్షి):** బాలికల ఆరోగ్య రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహి స్తున్న హెచ్పివి వ్యాక్సినేషన్ ప్రారం భోత్సవ కార్యక్రమం నేడు పరకాల పట్టణంలోని సివిల్ హాస్పిటల్ లో జరుగుతుందని రాయపర్తి పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొట్టమొద టిసారిగా హెచ్ పి వి(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమం పరకాల నియో జకవర్గం పరిధిలోని పరకాల సిహెచ్ సి హాస్పి టల్‌లో మహిళా దినోత్సవం ను పురస్కరిం చుకొని వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పరకాల సిహెచ్సి సూపరెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడు తూ హెచ్ పి వి(హ్యూమన్ పాపి లోమా వైరస్) వ్యాక్సిన్ వల్ల బాలికలు భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ క్యాన్సర్) నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ గతంలో చాలా సంవత్సరాలుగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం దీన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందుబాటులోకి తీసుకురావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చిన్న వయసులో ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా జడ్జి బి. అపర్ణాదేవి

**పరకాల, మార్చి 7 (జనం సాక్షి):** నేటి సమాజంలో ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా జడ్జి బి అపర్ణాదేవి అన్నారు. శనివారం రోజున రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశానుసారం మండల న్యాయ సేవాధికార సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల కోర్టులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ దేవి మాట్లాడుతూ ఒక స్త్రీ చదువుకుంటే కుటుంబం బాగుపడుతుందని తద్వారా సమాజంలో మార్పు,దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గృహిణి నుండి అంతరిక్ష శాస్త్రవేత్త వరకు ప్రతి రంగంలోనూ స్త్రీ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుందని, స్త్రీలు మానసికంగా శారీరకంగా బలవంతులు అని, వారి సహన శక్తి, పట్టుదల, కుటుంబం కోసం వారు చేసే త్యాగాలు అపారం అని తెలిపారు. అనంతరం పరకాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథి, న్యాయమూర్తులు మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. రామలింగం, పరకాల జూనియర్ సివిల్ జడ్జి జి .సాయి శరత్, శ్రీవల్లి శైలజ, పరకాల బార్అసోసియేషన్ అధ్యక్షుడు పెండ్యాల న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు



**పర్వతగిరి: మార్చి 07: (జనం సాక్షి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రానికి చెందిన ముదురకొల నాగరాజు ను ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా పర్వతగిరి మండల అధ్యక్షులు గా గరుగు రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. త్వరలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో పాల్గోన్న ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం త్వరలో అసెంబ్లీ లో గోప్ప నిర్ణయం తీసుకోనున్నారని పర్వతగిరి మండలానికి వర్ధన్నపేట నియోజకవర్గానికి పెద్దపీట వేస్తారని దానికోసం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పిన్నింటి సునీల్ రావు,నరెడ్ల సంతోష్, ఉద్యమకారులు నాగుల రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఉపాధ్యాయురాలకు సన్మానం



**మహదేవపూర్: మార్చి 7 (జనంసాక్షి).** ఈనేల 8 జరిగే అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను అదేవిధంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల తెలుగు శాఖ ఆచార్యులు శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల మహిళ ఉపాధ్యాయురాలకు కళాశాల అధ్యాపకురాలకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ. మహిళల బాలికల హక్కులు న్యాయం కార్యాచరణ అనే రెండు అంశాలపై దృష్టి చారించారని కేవలం చట్టాలు ఉండడమే కాకుండా విక్షేత్ర స్థాయిలో మహిళలకు రక్షణ న్యాయం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ మాట్లా డుతూ, స్త్రీల చైతన్యం మరియు సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమ వుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యా యులు బి రాజిరెడ్డి. ప్రభాకర్ రెడ్డి. తిరుపతి రెడ్డి. దేవేందర్ రెడ్డి లచ్చయ్య కిరణ్ కుమార్ కోటేశ్వర్లు వెంకటేశ్వర్లు. కళాశాల మహిళ అధ్యాపక అధ్యాపకేతరులను. శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా బిస్కెట్, రస్క్ విడుదల



**భీమదేవరపల్లి:మార్చి07(జనం సాక్షి)** మండలంలోనిముల్కనూర్ మహిళల సహకార డెయిరీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రీమియం ఉస్మానియా బిస్కెట్,రస్క్ ఉత్పత్తులను శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి డెయిరీ అధ్యక్షులు భుర్రా ధనశ్రీ అధ్యక్షత వహించారు. మహిళా ప్రేరణగా నిలుస్తూ,ముల్కనూర్ మహిళల సహకార డెయిరీ సంప్రదాయ పద్ధతుల్లో ఉత్తమ స్థానిక పదార్థాలతో తయారు చేసిన తెలంగాణ ప్రత్యేక రుచులైన ఉస్మానియా బిస్కెట్లు కరకరలాడే బంగారు రంగు రస్క్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. రేపు జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టుతూ ఈ ఉత్పత్తులను విడుదల చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, డెయిరీ రంగాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సహకార సంస్థ వినియోగదారులు ఇష్టపడే వెన్న రుచిగల ఉస్మానియా బిస్కెట్లు, కరకరలాడే రస్క్‌ను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి అందుబాటులోకి తీసుకువస్తోంది. టీ సమయానికి లేదా పండుగ సందర్భాల్లో ఆస్వాదించడానికి ఈ ఉత్పత్తులు అనువుగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ముల్కనూర్ మహిళల సహకార డెయిరీ జనరల్ మేనేజర్ శ్రీ మార్పటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రేపు జరగబోయే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో డెయిరీ మరియు ఆహార రంగాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళలకు ఈ ఉత్పత్తులను ముందుగానే విడుదల చేశామని తెలిపారు. ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే ధరలో ఈ బిస్కెట్లు అందిస్తున్నామని అన్నారు.

ఇది సంస్థలోని నూతన ఆవిష్కరణలకు, మహిళల నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ వంటకాల సంప్రదాయాన్ని కాపాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించడం తమ లక్ష్యమని చెప్పారు. ఈ ఉత్పత్తులు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్థానిక కిరాణా దుకాణాల్లో అందుబాటులో ఉన్నట్లు డెయిరీ డెయిరీ జనరల్ మేనేజర్ మార్పటి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ పాలవర్గ సభ్యులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వన ప్రవేశంతో ముగిసిన నాగులమ్మ మహా జాతర

- ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా కొనసాగిన మహా జాతర
- భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు



**మంగపేట (జనంసాక్షి):** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ మహా జాతర ఉత్సవాలు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా కొనసాగాయి. శ్రీ నాగులమ్మ మహా జాతరకు ఇతర రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి సుదూర ప్రాంతాల్లోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతరలో చివరి రోజున మణి రూపంలో ఉన్న నాగులమ్మ, సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను, యర్రట్టల గుట్టకు సడాలమ్మ ను ఆదివాసి సాంప్రదాయమైన డోలు వాయిద్యాల నడుమ వనప్రవేశాన్ని గావించారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు. అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగిసింది అని ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి తెలిపారు. శ్రీ నాగులమ్మ మహా జాతర ఉత్స వాలను నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**పెద్దవంగర (జనంసాక్షి):** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవుతాపురంలో శనివారం ముందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని జీసీస్సీ ( గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఏదోల్ల ఎస్సియన్స్ సేఫ్టీ క్లబ్స్ ) ఆధ్వర్యంలో బాలిక సాధికారతపై సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పినగాని కళాధర్ అధ్యక్షతన జరిగినాయి.విద్యార్థులకు బాలిక సాధికారతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి సుంకరనేని నాగవాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థినుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించినాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి రమేష్ కుమార్, పి రామ్మోహన్, జి రవి , ఎం నరసింహారావు, డీకే వెంకటేశ్వర్లు, జి సింహాద్రి , నరసయ్య, కే సోమయ్య రామతార ,శిల్ప, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదవాలి

### సమాచార హక్కు చట్టం చైర్మన్ డా. సాప పండరి

**ముధోల్, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డా.సాప పండరి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయపడకూడదని, కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు సంపాదించాలని తెలియజేశారు. అంతే కాకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తుకు యువత జీవితం చిత్తుకాకూ డదని, పండుగ సందర్భంలో ప్రకృతితో కూడిన రంగులను మాత్రమే వాడాలని, కెమికల్స్ తో కూడిన రంగులు వాడి ఆరోగ్యం పాడు చేసుకోకూడదని తెలియ జేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల అధ్యక్షుడు కొండవార్ సంజీవ్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ , ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ సాప పండరి ని శాలువాతో సన్మానించారు.



## అంగన్వాడి, పాఠశాలలను సందర్శించిన కౌన్సిలర్



**మహబూబాబాద్, (జనంసాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని 1వ వార్డు ఈదుల పూసపల్లి కౌన్సిలర్ దూపటి స్పందన వినయ్ తన పరిధిలోని ఈదుల పూసపల్లి ప్రాథమిక, పూర్వ ప్రాథమిక పాఠశా లలు , అంగన్వాడి కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భం గా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం పూర్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ దూపటి స్పందనవినయ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ఏఏపిసి చైర్మన్ మంజుల, అంగన్వాడి సిబ్బంది, ప్రీ ప్రైమరీ సిబ్బంది కౌన్సిలర్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జి. సత్యనారాయణ రెడ్డి, పి. కృష్ణవేణి, సిహెచ్. సుధాకర్, ఎస్.కె. షమీం, బి. వసంత, ఎం. ఇందిరా, సిహెచ్. ఉషశ్రీ, జి. సుభాషిని, పి. నిర్మల, హెచ్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నస్పూర్ (జనంసాక్షి) : సీసీసీ లోని లిటిల్ రోబో ప్లే స్కూల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నస్పూర్ మండల విద్యాధికారి పద్మజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నా రని ఇంకా మున్ముందు ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు.అనంతరం పాఠశాలలో మహిళలకు నిర్వహించిన వివిధ క్రీడాంశా లలో గెలుపొందిన మహిళలందరికీ ఎంఈఓ చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల కోశాధికారి అం బాల రాజకుమార్ మండల రిసోర్స్ పర్సన్ కొండపల్లి సింధు (దేవేంద్ర) పాఠశాల కరస్పాండెంట్ ఊట్ల సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యానిలు లావణ్య,సునీత, డి.సునీత విద్యార్థుల తల్లులు,మహిళలు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




**గోవిందరావుపేట (జనంసాక్షి):** మండలంలోని రాంనగర్ పంచాయతీ పరిధిలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచ్ ఆలోత్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం సంకల్పించిన విధంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ ప్రభుత్వ పాఠశాల తదితర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయడం జరిగింది అన్నారు. జూన్ వరకు జరిగే ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూణెం కమల వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ మహిళా సంఘాల సభ్యులు జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

### గౌడ సంఘం అండగా ఉంటుంది సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కొన్నే గ్రామానికి చెందిన నామిలే రంగయ్య తాడిచెట్టి పైనుండి పడడంతో రెండు కాళ్ళు విరిగినాయి బచ్చన్నపేట మండల కమిటీ జిల్లా కమిటీ సభ్యులు విలేజ్ కమిటీ సభ్యుల తోపాటు స్థానిక సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్. రాష్ట్ర కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య. జిల్లా కమిటీ సభ్యులు. బైరవని వెంకటయ్య. మండలం అధ్యక్షులు యాదన్న పరంధామ. మండల ప్రధాన కార్యదర్శి పోతు గంటి కృష్ణమూర్తి. అధ్యక్షులు కోళ్ల రమేష్. అంబాల ఆగయ్య. తాళ్ల రమేష్. ఎలికట్ట చంద్రం. పరామర్శించి గౌడ సంఘం అండగా ఉంటుందని తెలిపారు.

## విజయవంతంగా ప్రజా పాలన ప్రగతి పరిపాలన



**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పరిశుభ్రత , శానిటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కందూరు శంకర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగపూర్ జాం కేజీబీవీ పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలి అహ్మద్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, భోజన నాణ్యతను పరిశీలించారు. వారితో పాటు తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ కతారావు, ఎంఈఓ మహేందర్ ఉన్నారు.



## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



కడెం మార్చి 7 (జనంసాక్షి): ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం రోజున కడెం మండలం కొండుకూరు గ్రామంలో నూతనంగా నిర్మించబోనిర్మించబోయే భవన నిర్మాణం, వీవో భవన నిర్మాణం , మండల మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ. .. మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారత, పిల్లల ఆరోగ్యం మరియు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అంగన్వాడి భవనం ద్వారా చిన్నారుల కు మెరుగైన పోషణ, విద్యా వాతావరణం కల్పిం చబడుతుం దని, మహిళా సమైక్య భవనం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశా లు కలుగుతాయని తెలిపారు.ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదలు, రైతులు, మహిళలు మరియు యువతకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పి భూషన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పి సతీష్ రెడ్డి, కొండుకూరు గ్రామ సర్పంచ్ మామిడిపెల్లి భీమేష్, ఉపసర్పంచ్ పి సంపత్ రెడ్డి, కడం ఎంపీడీవో సునీత, ఈజీఎస్ ఏపిఒ జయదేవ్, ఐకెపి ఏపిఎం గంగాధర్, ఐకెపిసిసి విష్ణువర్ధన్, అంబారీపేట గ్రామ సర్పంచ్ టి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండ ల నాయకులు టి మల్లేష్ యాదవ్, ముడికే మల్లేష్ యాదవ్ కే సత్యం చారి ముక్కెర, శ్రీనివాస్ టి సంజీవ్ పటేల్, కడెం మాజీ వైస్ ఎంపీపీలు పి సంతోష్ రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి అరుణ, పాత కొండుకూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల టీచర్ సాయి నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపకాలపై విద్యార్థులకు అవగాహన

### ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్



ఏటూరునాగారం, మార్చి 07(జనంసాక్షి): మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం రోజున కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో అగ్నిమా పకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు ఎలక్ట్రికల్ పరికరాలను జాగ్రత్తగా వాడాలని, గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఏదై నా విపత్తు జరిగినప్పుడు వన్ జీరో వన్ కు ఫోన్ చేయాలని, వంట గదిలో వంట చేసేటప్పుడు గమనిస్తూ ఉండాలని, వంట పూర్తయిన తర్వాత సిలిండర్ ను ఆఫ్ చేయాలని, ఇంట్లో గాని ఆఫీసులో గాని అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించాలని అన్నారు. సిలిండర్ లో మంటలు వచ్చినప్పుడు బకెట్ సహాయంతో కప్పివేయాలని అప్పుడు మంటలు ఆరిపోతాయని విద్యార్థులతో ప్రాక్టికల్ గా చేపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్, నగావత్ కిరణ్, ప్రధానో పాధ్యాయురాలు అశ్విని జ్యోతి, అనూష, శ్రావణి, పుష్పలత, జబీనా, నాగేంద్రమ్మ, మాధవి, అక్షయ, ఫైర్ సిబ్బంది పి శ్రీనివాస్, సిహెచ్ రవికుమార్, ఎన్ శ్రవణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

### అప్రమత్తంగా ఉండాలి పోలీసు శాఖ పసర. ఎస్ఐ తాజుద్దీన్




గోవిందరావుపేట (జనంసాక్షి): యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పసర పోలీస్ వారి ఆధ్వర్యంలో లారీ డ్రైవర్స్. ఆటో డ్రైవర్. డీసీఎం డ్రైవర్స్ యజమానులతో డ్రగ్స్. రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకేవన్ సుధీర్ ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ మార్గదర్శకత్వంలో, పసర సీఐ దయాకర్ సూచనలతో పస్ర ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు ,మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారు.

ముఖ్య సూచనలు

- డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి
- పాఠశాలలు, కళాశాలల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాశీ
- యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పోలీసులు సూచించారు
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి
- రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు , వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అన్నారు
- ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు
- ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు

ముఖ్య సూచనలు

- హైవేపై లెఫ్ట్ సైడ్‌లో భారీ వాహనాలు నిలపరాదు
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు
- మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదు
- హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి

ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్, ఎస్సై నాగరాజు, ఏ ఎస్సై నరోత్తమ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్, లారీ అసోసియేషన్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, పస్రా గోవిందరావుపేట , ఆటో, లారీ, డీసీఎం, డ్రైవర్స్ యజమానులు స్థానిక ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యాయామశాల పరికరాలు బాగు చేయాలి



ముధోల్, (జనంసాక్షి): మండల కేంద్రమైన ముధోల్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఉన్న ప్రజా వ్యాయామశాల పరికరాలను బాగు చేయాలని ఉదయం వ్యాయామం చేసే సభ్యులు శనివారం గ్రామ పంచా యతీ కార్యా లయంలో కార్యాలయ అధికారి అన్వర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో పెద్దలు, యువకులు, పిల్లలు, మహిళలు ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ వ్యాయామశాలలో వ్యాయామం చేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రజా వ్యాయామ శాలకు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఉన్న పరికరాలు విరిగిపోవడం, ఊడిపోవడంతో వ్యాయామ చేసే సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.వెంటనే ఈ వ్యాయామశాల పరికరాల ను ను వాడుకలోకి తెచ్చి ప్రజలకుసహకరించవలన అవసరం ఎంతైనా ఉందని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ కోరి లావణ్య-సాయినాథ్, యువకులు భాస్కరోళ్ల లవన్, ఎల్లయ్య, శివకుమార్, ఉన్నారు.

## ముగిసిన మొదటి విడత వార్డు సభ్యుల శిక్షణ శిబిరం



పాలకుర్తి, (జనంసాక్షి): మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాల వార్డు సభ్యులకు నిర్వహించిన మొదటి విడత శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీవో శ్రీనాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధిగా ఎంపికైన వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందించడంలో ప్రజాప్రతినిధులు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వేణుమాధవ్, మహేశ్, వార్డు సభ్యులు దొంతమల్ల గణేష్, సాయికుమార్, బిక్షపతి, అనిత, శోభ, పాల్గొన్నారు.

## ఆరబెట్టిన మిర్చి పంట చోరీ



పరకాల, మార్చి 7 (జనంసాక్షి): రైతు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి పంట తన బావి వద్ద ఆరబోయగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన పరకాల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మల్లక్క పేట గ్రామానికి చెందిన దొమ్మటి బాబు అనే రైతు తన మిర్చిని భావి వద్ద ఆరబెట్టగా అందులోనుంచి సుమారు 5 క్వింటాసుల మిర్చిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. చోరీకి గురైన మిర్చి విలువ లక్ష రూపాయలు ఉంటుందని రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను బాధితుడు పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మార్కెట్లో మిర్చికి డిమాండ్ పెరగడంతో కొంతమంది చోరీలకు పాల్పడుతున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లోని మిర్చి రైతులు ఆందోళనగా ఉన్నారు. రైతులు తమ పంటను కాపాడుకోవడం కోసం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## మహిళలు ప్రతి రంగంలో ముందుండాలి: ఎంపీడీవో సునీత



కడెం (జనంసాక్షి): మహిళలు ప్రతి రంగంలో ముందుండాలని కడెం ఎంపీడీవో సునీత అన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో మహిళా ప్రజాప్రతినిధులు ముందుండి గ్రామా ల అభివృద్ధికి తోడ్పడుతూ గ్రామాల ను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచిం చారు.శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్ లకు , వార్డు సభ్యులకు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు... గ్రామపంచాయతీలో పాలన వ్యవహారాలు గ్రామపంచాయతీ చట్టంపై ఐదు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించామని ఇందులో నేర్చుకున్న విషయాలన్నీ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాల న్నారు. మహిళలు గ్రామపంచాయతీ అభివృద్ధిలో ముందుండి మరిన్ని అవకా శాలను అందిపుచ్చుకొని రాజకీయంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఓటిస్ లు గిరిధర్,నరేంద్ర, గోవర్ధన్ ,శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, మమత, పలు గ్రామాల వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ఉన్నారు.

# ముత్తారం త్రికుటేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



**భీమదేవరపల్లి:మార్చి07(జనం సాక్షి)** మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న శ్రీ త్రికుటేశ్వరాలయంలో నిర్వహిస్తున్న నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఫాల్గుణ మాసం బహుళ చవితి సందర్భంగా యాగశాలలో పలు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు .ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం,నవగ్రహ హోమం,మూలమంత్ర సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠించనున్న దేవతామూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించి హోమగుండాలలో ప్రత్యేక హోమాలు చేశారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మహిళల కోసం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ధాన్యదివాసం, ఫలపుష్పాదివాస కార్యక్రమాలను కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి.ఈ నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి సిద్దిపేట జిల్లా అనంతసాగర్ సిద్ధాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చేరుకున్న రాజ్యాంగ రథయాత్ర



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 07(జనంసాక్షి)** :భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఆపై చదువులలో ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం విశ్వజన కళా మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం రథయాత్ర కార్యక్రమం నేటికీ ఎనిమిదవ రోజుగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చేరుకొని జిల్లా మెజిస్ట్రేట్ గారైన కలెక్టర్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న భారత రాజ్యాంగం అమలై 77 సంవత్స లు పూర్తి చేసుకున్న భారత ప్రజల శాసన గ్రంథమైన భారత రాజ్యాంగం పట్ల మన దేశ ప్రజలకు సంపూర్ణ అవగాన లేకపోవడం చాలా బాధాకరం దీనికి ప్రధాన కారణం దేశాన్ని ఇప్పటి వరకు పరిపాలన చేసిన పాలకులదే, భారత రాజ్యాంగం కేవలం రాజకీయ నాయకులు ప్రమాణ స్వీకారం చేయడానికి పనికి వచ్చే ఆయుధంగా రాజ్యాంగాన్ని ఉపయోగించడం చేస్తున్నారు కానీ రాజ్యాంగ అమలు విషయంలో శ్రద్ధ వహించడం లేదు అని అన్నారు. భారత దేశ ప్రజల ఆస్తి అయిన భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా చేయాలంటే తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగాన్ని 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఆ పై చదువులలో ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలోవిశ్వకవి కల్చరల్ కమాండర్ మాస్టర్ జి,రాజ్యాంగం అంజన్న,మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్తేరు రాణి, సలహాదారులు వై అలెగ్జాండర్ ప్రభు, బాలస్వామి, ఉపాధ్యక్షురాలు యాదక్క, రాబర్ట్, స్థానిక ప్రజాసంఘాల నాయకులైన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్,దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

## ప్రగతిశీల మహిళా సంఘం పిలుపు




**భైంసా మార్చి 07 (జనం సాక్షి)** మహిళలు తమ మనుగడ, ఆత్మగౌరవం, సమాన పనికి సమాన వేతనం, సమాన ప్రాతినిధ్యం కొరకు సుదీర్ఘ పోరాటం జరిపి కొన్నింటిని అయినా సాధించుకొన్నారు. మానవ హక్కులే మహిళల హక్కులు అనే నినాదంతో నిరంతరం పోరాడుతూ... మార్చ్ 8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల దినంగా జరుపుకుంటున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఈ సంవత్సరం మార్చి '8' సందర్భంగా 'శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం అనే పిలుపులో భాగంగా, భైంసా మండలం లోని వానల్ పహాడ్,దేగాం గ్రామాల్లోని బీడీ కంపెనీల్లోని కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట లక్ష్మి మాట్లాడుతూమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగారుస్తూ ఉపాధిని ఒక హక్కుగా కాకుండా ఒక సంక్షేమ పథకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని మార్చి విబిజించి రాం జి పేరుతో,రాష్ట్రాలు 40 శాతం వాటా నిధులు కేటాయిస్తేనే పథకాన్ని అమలు జరిగేటట్టు మార్చడం, నిరుపేద గ్రామీణ శ్రామిక మహిళల పొట్ట కొట్టడమేనని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గృహ కార్మికుల వేతనాల గురించి వ్యాఖ్యానిస్తూ, నిరుద్యోగం అధికంగా ఉన్న మన దేశంలో జీతాలు పెంచాల్సిన అవసరం లేదని అనడం అసంఘటిత రంగ కార్మికుల రాజ్యాంగబద్ధ హక్కును అపహాస్యం చేయడమే అవుతుందనీ అన్నారు. మహిళలను మాటల్లో అందలమెక్కిస్తూ ప్రకటనలు గుప్పిస్తూనే, సేవారంగంలోని ఉద్యోగాలన్నీ కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ పరోక్ష దోపిడీకి తెరతీస్తున్నారనీ విమర్శించారు. కార్మిక చట్టాలను కుదించి పని గంటలను పెంచి, రాత్రి వేళల్లో పనిచేయాలని ఆంక్షలు పెడుతూ కేంద్ర ప్రభుత్వం వారి హక్కులను కాలరాస్తుందని వాపోయారు. అన్ని రంగాలలో మహిళాభివృద్ధిని ప్రోత్సహిస్తూ రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు మద్యం, మాదకద్రవ్యాలు, అశ్లీల ప్రసారాలను అడ్డుకోకుండా వ్యాపింపచేస్తూ వారి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా వేల సంఖ్యలో మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారు. ప్రజలను మత మౌఢ్యంలో,భక్తి పారవష్యాలలో, ఉన్మాదంలో ముంచి వాస్తవ పరిస్థితుల నుండి, శాస్త్ర,విజ్ఞాన ఆలోచనల నుండి దూరం చేస్తున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం వీటన్నిటిని ప్రతిఘటిస్తూ తమ హక్కుల కొరకు ఉద్యమించాలని మార్చి 8న జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రామిక మహిళలకు పిలుపునిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోదావరి, బీడీ కార్మికులు ఉష తాయ్,మనీషా, అనురాధ, శివకాంత, ప్రేమల,రజిత, శభాన తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర కీలకం

## ఏటూరు నాగారం ఎస్సై మహేష్



**ఏటూరునాగారం,మార్చి07(జనంసాక్షి)** .శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహేష్, స్థానిక జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజలకు చేరవేయడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో మీడియా బాధ్యతగా వ్యవహరించాలని, అపోహలు మరియు తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ మరియు మీడియా పరస్పర సహకారంతో పనిచేస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని తెలిపారు.అలాగే ప్రజల సమస్యలు, స్థానిక అంశాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చే విషయంలో మీడియా ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కార్యక్రమాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సహకారం అవసరమని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొని పలు అంశాలపై ఎస్ఐ మహేష్ తో చర్చించారు.

# ఆత్మకూరులో నిషేధిత అంబర్ గుట్కా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్



**ఆత్మకూరు, మార్చి 07 (జనం సాక్షి):** ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్ పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూరు సి ఐ ఆర్ .సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం హెడ్ కానిస్టేబుల్ జి. శ్రీనివాస్, పీసీలు ప్రవీణ్ , శ్రీనివాస్ ,ప్రసాద్ లతో కలిసి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పహారా విధులు నిర్వహిస్తున్న సమయంలో పెంచికల్ పేటఘ గ్రామానికి చెందిన బిట్ల మధుకర్ శ్రీరామ కిరాణా షాప్ నిర్వహిస్తూ తన దుకాణంలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా , అంబర్ పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది పంచుల సమక్షంలో వెళ్లి దుకాణాన్ని తనిఖీ చేయగా క్రింది నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నట్లు.ఆర్ ఆర్ ప్యాకెట్లు? 4 విలువ రూ. 1,600 అన్నార్ టొబాకో ప్యాకెట్లు 3 విలువ రూ. 960 అంబర్ ప్యాకెట్లు 2 విలువ రూ. 1,000 ఆర్ ఆర్ చిన్న ప్యాకెట్లు 36 విలువ రూ. 720అంబర్ చిన్న ప్యాకెట్లు 28 విలువ రూ. 560 అన్నార్ చిన్న ప్యాకెట్లు 23 విలువ రూ. 460మొత్తం స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తుల విలువ రూ. 4,300 గా గుర్తించామన్నారు. నిందితుడు ఉపయోగిస్తున్న లైట్ బ్లూ రంగు రెడ్‌మి మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు.నిందితుడు బిట్ల మధుకర్‌ను అదుపులోకి తీసుకుని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు, సహకరించిన హెడ్ కానిస్టేబుల్ ఇతర కానిస్టేబుళ్లను అభినందించినట్లు సీ ఐ ఆర్ .సంతోష్ పేర్కొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**ములుగు/వెంకటాపూర్,మార్చి07(జనం సాక్షి):**–వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో శనివారం నూతన రామాలయ నిర్మాణానికి సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ దంపతులు భూమి పూజ కార్యక్రమాన్నీ నిర్వహించారు.వేద పండితుడు గోవర్ధన శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ మాట్లాడారు.గ్రామంలో ఆలయం నిర్మించుకోవాలనేది ఇక్కడి ప్రజల దశాబ్దాల కళ అని దానిని నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. ఈరోజుతో ఆలయ నిర్మాణానికి తొలి బీజం పడిందని, అందరి సహకారంతో ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు సీతక్క సహకారంతో పాటు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. శ్రీరాముని ఆలయ నిర్మాణానికి ముందుకు రావడంతో భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి పూజ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఎంబటి సదయ్య, ఉప సర్పంచ్ కొండ తిరుపతి తో పాటు వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వన ప్రవేశంతో ముగిసిన నాగులమ్మ మహా జాతర

- ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా కొనసాగిన మహా జాతర
- భారీగా తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్న భక్తులు
- ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు

**మంగపేట మార్చి 07 (జనంసాక్షి) :** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ మహా జాతర ఉత్సవాలు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా కొనసాగాయి. శ్రీ నాగులమ్మ మహా జాతరకు ఇతర రాష్ట్రాలైన చత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి సుదూర ప్రాంతాల్లోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతరలో చివరి రోజున మణి రూపంలో ఉన్న నాగులమ్మ, సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను, యర్రట్టల గుట్టకు సడాలమ్మ ను ఆదివాసి సాంప్రదాయమైన డోలు వాయిద్యాల నడుమ వనప్రవేశాన్ని గావించారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు. అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగిసింది అని ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి తెలిపారు. శ్రీ నాగులమ్మ మహా జాతర ఉత్సవాలను నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ సందర్భం గా మసీదు లకు లైటింగ్ ఏర్పాట్లు చేయండి

- నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం....

**వరంగల్ ఎంజీఎం, మార్చి 7(జనంసాక్షి):** రంజాన్ పర్వదినం సందర్భం గా మసీదు లకు లైటింగ్ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా బల్దియా ఆధ్వర్యంలో మసీదులకు, ఖబ్రస్తాన్ లకు లైటింగ్ తో పాటు ,ఈద్గాలను పరిశుభ్రం గా ఉంచేలా చూడాలని, 66 డివిజన్ ల వ్యాప్తం గా ఉన్న మసీదులు,ఖబ్రస్థాన్ లకు జీ డబ్ల్యూ ఎం సి తరపున లైటింగ్ ఏర్పాటు చేయాలని, 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డివిజన్ లలో దెబ్బతిన్న లైట్లను పునరుద్ధరించడం తో పాటు ఎన్ పి డి సి ఎల్ వారితో సమన్వయం చేసుకుంటూ, వీధి దీపాలు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం తో పాటు లైట్ లు దెబ్బతిన ప్రాంతాల్లో యుద్ధ ప్రతిపాదికన ఏర్పాట్లు చేయాలని, నిరుపయోగం గా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తరలించాలని, కౌన్సిల్ ఆమోదం పొందిన హై మాస్ట్ లైట్ లకు వెంటనే ఏర్పాటు చేయాలని సందర్భంగా మేయర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో ఈ ఈ లు రవి, కుమార్ మాధవి లత, మహేందర్, డి ఈలు కార్తీక్ రెడ్డి, సంతోష్ కుమార్, ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు ప్రారంభం

**మహా ముత్తారం మార్చి 8 (జనం సాక్షి)** ప్రజా పాలన ప్రగతి పనులు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలో పనులు ప్రారంభించారు. మండలంలోని పోలారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ అంబాల రాజబాబు, వార్డు వార్డు సభ్యులు ఏనుగు మౌనిక,రాజేందర్, వేల్పుల రాజేశ్వరి,సంతోష్,ఆధ్వర్యంలో ఊట్లపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పోలారం పాఠశాల పరిశుభ్రంగా చేశారు. రోజువారి ప్రణాళిక బద్దంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

## కాజీపేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

హనుమకొండ ప్రతినిధి , మార్చి 7 (జనం సాక్షి) :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఎన్ఐటీ సమీపంలో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బ్యాంకు అధికారుల ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ శ్రీగోధ విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బ్యాంకు పూర్తిస్థాయిలో మహిళా ఉద్యోగుల చేత నిర్వహించబడుతున్న శాఖ కావడం విశేషమని, ఇది మహిళా సాధికారతకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మహిళా సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



### ముల్కనూర్ న్యూ మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి:మార్చి 07 (జనం సాక్షి) :** మండలంలోని ముల్కనూర్ న్యూ మోడల్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ బేర యాదగిరి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ వేడుకల్లో భాగంగా మహిళా ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే మహిళా ఉపాధ్యాయులు,కరస్పాండెంట్ బేర యాదగిరి చిన్నారులతో కలిసి ఆనందంగా నృత్యాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.దీంతో పాఠశాల ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.



ఈ సందర్భంగా కరస్పాండెంట్ బేర యాదగిరి మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యంగా విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయుల సేవలు ఎంతో గొప్పవని అన్నారు. మహిళల కృషిని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిపూటకు అనుమతిప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఖానాపూర్ మార్చి 07 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల మాదిరి మార్చి 15 నుండి అంగన్వాడి కేంద్రాలలో సైతం వొంటి పూట వర్తింపజేయాలని కోరుతూ అంగన్వాడీలు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కు వినతిపత్రం సమర్పించారు. శనివారం ఎమ్మెల్యే కు సమర్పించిన వినతిపత్రంలో పలు డిమాండ్లను పొందుపరిచారు. బిఎల్ఓ విధుల నుండి తప్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వశీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, సంఘ బాధ్యులు లీలారాణి, భాగ్యరేఖ, షహనాజ్, లక్ష్మీ, గంగామణి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మ జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : రామకృష్ణ స్వామీజీ



**మంగపేట మార్చి 07 (జనంసాక్షి) :** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరిగింది అని జాతర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్య వాదములు తెలిపిన ఆలయ ధర్మకర్త, మేనేజింగ్ ట్రస్టీ బాడిశ రామకృష్ణ స్వామీజీ.

అలాగే ముఖ్యంగా ఉత్సవాల విజయవంతనికి వెన్నంటి సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులకు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, విద్యుత్ శాఖ అధికారులకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట టివిఆర్ సూరి, రాజకీయ నాయకులకు, అధికారులకు, ఆదివాసి కులపెద్దలకు,జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పిహెచ్సి సిబ్బందికి తదితరులకు నాగులమ్మ ఆలయ ధర్మకర్త, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ, ఆలయ ప్రధాన పూజారి బాడిషా నాగ రమేష్, ఆదివాసి పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు.

## కలిసికట్టుగా పరకాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేద్దాం

**కూడా చైర్మన్ ఇనగాల**



**హనుమకొండ ప్రతి నిధి మార్చి 7 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిని శని వారం పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ మరియు పాలకవర్గం హనుమకొండలోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా గెలుపొందిన శుభ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు నూతనంగా గెలుపొందిన పాలకవర్గానికి కూడా చైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కూడా చైర్మన్ ను పరకాల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గం శాలువాతో ఘనంగా సన్మానించారు. పరకాల పట్టణ అభివృద్ధి కోసం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అందిస్తున్న తోడ్పాటుకు వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. అనంతరం ఇనగాల మున్సిపల్ పాలకవర్గంతో మాట్లాడుతూ అందరూ సమిష్టిగా పరకాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏ కు దివ్య విద్యాసాగర్ మున్సిపల్ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట (జనంసాక్షి) : లక్షెట్టిపేట ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం మరలా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మార్చురీ గది నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి లోని



రోగులతో మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన

**కేసముద్రం,మార్చి 7 (జనం సాక్షి):** ప్రయోగాత్మక అభ్యాసం విద్యార్థుల్లో శ్రమ విలువ, చేసే పనిపై ఆసక్తి పెంపొందిస్తుందని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను నిజజీవితంలో అన్వేషిస్తూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాలకూర,కోతిమీర పంటలను సాగు చేశారు. పర్యవేక్షక ఉపాధ్యాయురాలు ఎండి సమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత

**ములుగు/వెంకటాపూర్,మార్చి07 (జనం సాక్షి):** గుర్రంపేట గ్రామపంచాయతీ చెందిన బానోతు సారయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.సారయ్య ఇన్సూరెన్స్ సంస్థలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు పాలసీ కలిగి ఉండడంతో ఆయన కుటుంబానికి కుటుంబానికి సంస్థ నుంచి మంజూరైన రూపాయలు 6,01,800 చెక్కును శనివారం స్థానిక గ్రామ సర్పంచ్ కోడూరు రవి,ఉప సర్పంచ్ దామరొప్పుల సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సమస్త డీజీఎం గంగుల సతీష్,వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్,ములుగు బ్రాంచ్ మేనేజర్ కుమార్, డిఓ లు రాజు,జయమ్మ,రజిత, మల్లికార్జున్, నారాయణ, రాజేందర్, రాజేందర్, ఎస్ఓ లు ఐలయ్య, రాజారాం, సుజాత, మమత, రాజ ప్రమీల, మనోహర్, సదానందం, ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్, శ్రీకాంత్, కార్తీక్, గణేష్, నగేష్, భాస్కర్, మహేశ్వరి పాల్గొన్నారు.



## మహిళలు కుటుంబ సంక్షేమం కోసం శ్రమించే వ్యక్తులు

- సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పది
- సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ .

కాటారం మార్చి 7 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఎల్జీ గార్డెన్ నందు జరిగిన ప్రోగ్రాం లోకుటుంబ నిర్మాణం, సంక్షేమంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, సమాజ నిర్మాణంలోనూ వారి కృషి చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నుండి మరణించే వరకు అనేకమైన కష్టాలు, వివక్షలకు, హింసలకు గురవుతున్నారని, ఆర్థికంగా సామాజికంగా శారీరకంగా వారి యొక్క సర్వం సమాజ శ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి వెన్నెముకల తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. మద్యపానం, మత్తు,



గంజాయి వంటి దురాలవాట్లను రూపుమాపడానికి మహిళలు తమవంతు గా కృషి చేయాలని వారు సూచించారు. మహిళలకు ఆపద వస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని జడ్జి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, డి. ఆర్. డి. ఓ. ప్రాజెక్ట్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి , గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, బయ్యారం సర్పంచ్ ఇనుగల లింగయ్య, మద్దులపెల్లి సర్పంచ్ రవి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- మంత్రులు పొంగులేటి, తుమ్మల ను కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, మార్చి 07 (జనంసాక్షి)** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం హైదరాబాదులోని మంత్రుల నివాసంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేరువేరుగా మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. పాలకుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి,



గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వంటి కార్యక్రమాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని వివరించారు.

## దేవదాయ కెనాల్ అభివృద్ధి పనులకు శ్రీకారం

**భీమదేవరపల్లి, మార్చి 07(జనం సాక్షి) :** ధర్మసాగర్ రిజర్వాయర్‌కు అనుబంధంగా ఉన్న దేవదాయ కెనాల్ మరమ్మతుల పనులను అధికారులు శనివారం పరిశీలించారు. ముల్కనూర్ రిజర్వ్ కెనాల్ నుంచి విశ్వనాథ్ కాలనీ చెరువు మత్తడి వరకు కెనాల్ మరమ్మతులు చేపట్టేందుకు వరంగల్ చీఫ్ ఇంజనీర్ రెడ్డి మల్ల సుదీర్ ఆధ్వర్యంలో అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగీలాల్‌తో కలిసి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గద్ద



కుమారస్వామి అధికారులతో మాట్లాడి కెనాల్ అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు. సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ వేసవికాలంలో స్థానిక రైతులకు పశువులకు నీటి కొరత తలెత్తకుండా గ్రామాల చెరువులను నింపడం తమ ప్రధాన బాధ్యత అని తెలిపారు. కెనాల్ మరమ్మతుల ద్వారా చెరువులు నిండి రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ గద్ద కుమారస్వామిని పరిసర గ్రామాల రైతులు అభినందిస్తూ ప్రశంసిస్తున్నారు.

## స్వయంకృషి సేవా సంస్థ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**కాటారం మార్చి 7 (జనంసాక్షి):** జయ శంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వయం కృషి సేవా సంస్థ తరపున పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు. శనివారం కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , పెన్నులు,ఇతర స్టేషనరీలను స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ ఆధ్వర్యములో పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు గా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు అవరోధించాలన్నారు. విద్యార్థులకు అందజేయటంలో కృషిచేసిన స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ వారి బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమములో స్వయంకృషి సభ్యులు సుమన్, సందీప్, బాలరాజు, రాజబాపు ,సంజయ్ పాల్గొన్నారు.

## నల్లగుంట లో ప్రజాపాలన 'ప్రగతి ప్రణాళిక' పనులు ప్రారంభం




**ములుగు/ వెంకటాపూర్, మార్చి 7 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన 'ప్రగతి ప్రణాళిక' లో భాగం గా 99 రోజుల యాక్షన్ ప్లాన్ పనుల పై సమావేశం ను నల్లగుంట గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యం లో గ్రామ పంచాయతీ నల్లగుంట లో ఘనం గా ప్రారంభించడం జరిగింది.సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు ఉప సర్పంచ్ మోరే లింగస్వామి మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యదర్శి శ్రీనివాస్ పర్యవేక్షణ లో గ్రామం లోని ఆరోగ్య కేంద్రం వద్ద 'ప్రజాపాలన -- 'ప్రగతి ప్రణాళిక లో భాగం గా మొదటి రోజు చెత్త ను తీసివేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్ లు సైతం చెత్తను తీసేశారు.పిచ్చి చెట్లను కొట్టారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్,ఉప సర్పంచ్ మోరే లింగస్వామి,కార్యదర్శి శ్రీనివాస్,వార్డ్ మెంబర్ మందల సృజన,పొనగంటి రవి,బానోత్ కవిత,తంగెళ్ళపల్లి శ్రీధర్,ఆశలు రాణి,లలిత,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు మరియు సిబ్బంది ఇటికాల రామయ్య,బొజ్జం సత్యపాల్,వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్.**

**అడ్డదారిలో ఇసుక తరలింపు... పది లారీలు సీజ్**



**జైపూర్, మార్చి 7(జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పది లారీలను పోలీసులు సీజ్ చేసి, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. శనివారం ఏసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... చెన్నూర్‌లోని ఇసుక క్వారీ నుంచి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ డెలివరీ ఆర్డర్ తీసుకున్న లారీలు నిర్ణీత గడువు ముగిసిన తరువాత కూడా ఇసుకను సరైన డెలివరీ చిరునామాకు చేర్చకుండా ఇతర ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నించినట్లు తెలిసిందన్నారు.నిర్మల్ జిల్లాలోని వెంగ్వాపేట్‌కు ఇసుకను సరఫరా చేయాల్సి ఉండగా, అక్కడికి వెళ్లకుండా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) వద్దకు తీసుకువచ్చి అన్లోడ్ చేయడానికి ప్రయత్నించారని తెలిపారు.